
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 19, జూన్ 2024




## జిల్లా జడ్జి పాటిల్ వసంత్‌ను కలిసిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో జితేష్ వి. పాటిల్ మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్‌వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.





2 లో..

### వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు

# అగ్రికల్చర్ డ్రోన్ లను ఉపయోగించండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్






2 లో..

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం

# మరో పోరాటానికి సిద్ధం కండి..

- ప్రపంచంలోనే టీజేఎఫ్‌ది ఒక చరిత్ర..
- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ
- భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు
- పలు కీలకాంశాలపై సుదీర్ఘ చర్చ
- భవిష్యత్ కార్యాచరణపై కసరత్తు



4 లో..



# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు

- అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు
- క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు
- భూ గర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి
- కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే సీఎండీ ఎన్.బలరామ్

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్‌న్యూస్) - సింగరేణిలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూ గర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని.. దీనిపై ఆయా ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



2 లో..

## బూర్గంపాడులో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి



2 లో..

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు

లంచ్ బ్రేక్ లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు ఫైళ్లు పెండింగ్ లో ఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు. గతంలో సింగరేణి ఆసుపత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని.. వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి , తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని.. కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు. సంస్థ ఛైర్మన్, ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెంలోని సింగరేణి కార్పోరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని, భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా వచ్చిన 32 మంది ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖలకు పంపించారు. ఆయా విభాగాల అధిపతులు వారిని మందలించారు. ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదు చేయడం జరుగుతుందని సీఎండీ స్పష్టం చేశారు. ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జీఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# ‘నీట్” లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోండి

**- 2024 నీట్‌లో క్వాలిఫై కాని వారికి సదవకాశం**

**- మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి.యాకూబ్ పాషా**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - 2024 - నీట్ లో అర్హత సాధించని షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులకు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైద్రాబాద్ వారు అందిస్తున్న నీట్ - 2025 లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క శిక్షణలో ఎస్.సి లకు 334, బి.సిలకు 8,ఓ.సిలకి 8 చొప్పున సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు.అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు తమ వివరాలను ఝఝఝ.స్త్రంఝతీవఅఠ్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీఇ.ఱఅ అను వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు.అర్హులైన విద్యార్థులకు హైదరాబాద్‌లోని టిజిఎస్‌డబ్ల్యూఆర్ సిఓఈ గౌలిదొడ్డి, నార్సింగి, చిలుకూరు, మహేంద్ర హిల్స్ గురుకులాల యందు ఉచిత శిక్షణ అందిస్తారని తెలిపారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, నీట్-2024 పరీక్షను విధిగా రాసిన వారు మాత్రమే ఈ ఉచిత శిక్షణ పొందటానికి అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తు రుసుము 200 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని. ఇతర సమాచారం కొరకు 8520860785 సంప్రదించాలన్నారు.

# వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అగ్రికల్చర్ డ్రోన్ లను ఉపయోగించండి

సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లును అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉ ంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉ ంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, తనిఖీలో భాగంగా ఏదైనా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడి క్యాలెండర్ అందుబాటులో లేనియెడల షాకాజ్ నోటీస్ జారీ చేయబడునని వైద్య శాఖ అధికారులకు సూచించారు.108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని,సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు. సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశుభ్రపరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లును అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటివనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఈనెల 21 నాటికి పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో శుభ్రపరచాలని, దానిని ఎంపీడీవో ధ్రువీకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్‌పరితోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, అన్ని శాఖల అధికారులు,త తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లకు జీతాలు ఇవ్వండి సీఎం గారు.

**-సిడిపిఓకి వినతిపత్రం అందించి వేడుకలు.**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)- తెలంగాణలో ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్‌కు, హెల్పర్స్‌కు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతినెలా 14 న వేతనం ఇచ్చే సంప్రదాయంను ప్రస్తుత ప్రభుత్వం రెండో నెల కావస్తున్న నేటికీ వేతనం ఇవ్వని దృష్టితిలో అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారు అని తక్షణమే ప్రతినెలా వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ ఆధ్వర్యంలో పాల్వంచ సీడీపీఓ రేవతికు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2 లక్షలు టీచర్‌కు, హెల్పేర్‌కు 1లక్ష ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఆరోగ్యలక్ష్మి బిల్స్, టిఎడిఎలు, ఇన్సూరెన్స్ 10 లక్షలు, హెల్త్ కార్డ్స్, అంగన్వాడీలకు సెల్‌ఫోన్‌లు పాడాయిపోయిన వాటి స్థానంలో నూతన టాబ్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీరు, కరెంట్, మరుగుదొడ్లు, పహరి గోడ ఏర్పాటు చెయ్యలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పండుగ వెంకట రమణ, సోయం రాజ్య లక్ష్మి, ఉమా దేవి, పద్మ, లాలి, భవాని, తదితరులు పాల్గొన్నారు.



# బూర్గంపాడులో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి

- ఏబీఆర్ యూత్‌కి జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి.పాటిల్ హామీ

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీహాలు మంజూరికి కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి.పాటేల్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు లోని ఏబిఆర్ యూత్ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ కు కలెక్టరేట్లో వినతి పత్రాన్ని అందజేసి, జిల్లా కలెక్టర్ కు శుభా కాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన బూ ర్గంపాడు లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, ఈ హాలు లేకపోవడం వల్ల ఫంక్షన్లు, శుభ కార్యాలు చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి ఏబిఆర్ యూత్ తీసుకువెళ్ళినారు ఈ విషయంపై స్పందిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ మంజూరుకు తప్పకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చా రు. గ్రామాలలో విద్య వ్యవస్థలు ప్రతిష్ట చేయాలని, ఇందుకు యువత నడుం బిగించాలని ఆయన పేర్కొ న్నారు అదేవిధంగా నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా యువతను చైత న్యం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బూర్గంపాడు లో ప్రభుత్వ స్థలం విషయంపై పరిశీలన చేసి అంబేద్కర్ కమ్యూనిటీహాలు మంజూరుకు కృషి చేస్తానని ఏబీఆర్ యూత్‌కు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తోకల మోహన్ రావు, బూర్గంపాడు ఏబిఆర్ (అంబేద్కర్) యూత్ నిర్వాహకులు కేసుపాక పుల్లయ్య, తోకల రవి ప్రసాద్, కేసుపాక రవికుమార్, అలవాల దుర్గాప్రసాద్, నంది పాడు పండు, కేసుపాక రాజేష్, కేసుపాక మల్లేశ్వరరావు, కేసుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వ గుణాన్ని కొనసాగిస్తున్న పెండేకట్ల యాకయ్య దొర




ఇల్లందు టౌన్, సూర్య, (మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండే కట్ల యాకయ్య దొర తన దాతృత్వాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ఓ భాదితకుటుంబానికి అర క్వి%శీ%టా బియ్యాన్ని అందజేశారు. ఇంటర్మీడియట్ విద్యాబ్యాసం నుండి విద్యార్థి రాజకీయాల్లో చేరి ఆపై తెలుగుదేశం పార్టీలో 15 సంవత్సరాలుగా క్రియశీలకంగా పని చేస్తూ...గత ఎన్నికల ముందు నుంచి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గంలో ని పేదవారికి శుభ, అశుభ కార్యక్రమాలకు తనవంతుగా ఆర్థికంగా, వస్తువుల సరుకుల రూపేనా సహాయం చేస్తూవస్తున్నారు పెండెకట్ల యాకయ్య దొర. అన్నా!అని అంటే చాలు. సరే నేనున్నాను అంటూ .. పేదలకు అండదండగా ఉంటు ప్రజాసేవ చేస్తున్నాడు. ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నిజమైన యువ కార్యకర్తగా పేద ప్రజల అభిమానాన్ని చురగొంటున్నాడు. ఈ క్రమంలో పేదల పెన్నిదైన పెండేకట్ల యాకయ్య దొర హైదరాబాదులో ఉండటం మూలంగా తాను అందుబాటులో లేకపోయినప్పటికీ తన అనుచరుల ద్వారా ఇల్లందులోని బొల్లి రవి కిరణ్ మరణ వార్త తెలుసుకొని (ఈనెల 19న) నేడు జరగబోయే దశదినకర్మలకు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించాడు. ఇల్లందు నెంబర్ 2 బస్తీలో నివాసముంటున్న నిరుపేద తల్లిదండ్రుల కుటుంబంలో పుట్టిన ఒక్క గానొక్క కొడుకు చేతికి అంది వచ్చిన బొల్లి రవి కిరణ్(27) సాఫ్ట్వేర్ వర్క్ ఫర్ హెూమ్ ఉద్యోగం చేస్తూ ఆటవిడుపుగా ఇల్లందులోని కోర్టు ఎదురుగా ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్లో తన మిత్రులతో క్రికెట్ ఆడుతూ ఈనెల 9వ తారీఖున హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిపోయాడు. స్నేహితులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని ఖమ్మం తీసుకు వెళ్లాల్సిందిగా ప్రభుత్వ వైద్యులు పేర్కొనడంతో తల్లిదండ్రులు బంధువులు హుటాహుటిన ఖమ్మం తీసుకెళుతుండగా మార్గమధ్యంలోనే బొల్లి కిరణ్ మృతి చెందారు. దీంతో నిరుపేదలైన తండ్రి రాజయ్య తల్లి మల్లమ్మ రోదిస్తుండటంతో పలువురికి కంటతడి పెట్టించింది. తండ్రి రాజయ్య సెకండ్ ఆటో కొనుక్కొని జీవిస్తుండగా తల్లి మల్లమ్మ అనారోగ్య స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. బిడ్డకు పెళ్ళి చేసి పంపించారు. చేతికొచ్చిన కొడుకు కు ఈ విధంగా జరగటం పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధప్యంలోని తల్లిదండ్రులకు చేతికొచ్చిన ఒక్కగానొక్క కొడుకు ఆకస్మిక మరణంతో దిక్కులేని ఆ నిరుపేద కుటుంబానికి అండ ఆధారం లేకపోవడం నిజంగా దురదృష్టకరమని బాధాకరమని పలువురు భావిస్తున్నారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 19 న నిర్వహించే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే.ప్రియాంక పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1–19 సంవత్సరాల లోపు చిన్నారులు, విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండ్ జోల్ మాత్రలు మింగించాలని కోరారు. ఆ మాత్రలు వేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందకుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**– ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – అంగన్వాడీ సిబ్బబండికి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హమాలను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ అర్బన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గోనెమని మాట్లాడుతూ ఐసిడిఎస్ 1975 ఏర్పడినాటి నుంచి గౌరవ వేతనం పేరుతో అంగనవాడి కేంద్రాలు నిర్వహిస్తున్న చాలీచాలని వేతనాలతో పోషణం భారంగా జీవిస్తున్న అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్లకు రూ.26000 హార్లర్లకు రూ.21000 ఇవ్వాలని అనేకసార్లు పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వ



పాలనలో అంగన్వాడీ టీచర్ల సమస్యలపై జిల్లా కలెక్టరేట్లు ముందు 24 రోజులపాటు సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకొస్తే అంగనవాడి టీచర్ల హెల్పర్లు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అంగన్వాడీ టీచర్లకు రూ.18000 హెల్పర్లకు రూ.15000 వేతనాలు ఇస్తామని హామీఇచ్చారని, ఆ హామీని 6 నెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ ప్రభుత్వం కుడా గత ప్రభుత్వం మాదిరిగానే అంగన్వాడీ టీచర్లుకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుండటంతో సందర్భంగా సిడిపిఓ కార్యాలయాలను ముందు ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు ఐదు లక్షలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ప్రస్తుతం టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.50,000 చెల్లింస్తామని జీవో ఇచ్చారని తెలిపారు. ఈ జోవో వలన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఈ జీవోను రద్దుచేసి సమ్మె కాలంలో ఇచ్చిన హామీని తక్షణమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు టిఏ ఢిఏ తక్షణమే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఇంటికి రాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల్ని తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, కనకమ్మ, సరోజ, జానకి, అలివేలు, భాగ్య, రామలక్ష్మి, రజిని, నాగమణి పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

**– పోడు సాగుదారులపై పెట్టిన ఫారెస్టు అక్రమ కేసులు ఎత్తివేయాలి**

ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ లబ్ధిదారుల అకౌంట్లోకి తక్షణమే జమ చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన మండల కమిటీల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ ప్రజలకు రెండో పంటగా సేకరణ చేస్తారని 2012 సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్న తుని బోనస్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో పోడు సాగుదారులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా ఉపాధి కూలీలు ఎర్రని ఎండలో ఉపాధి పనులు చేశారని ఉపాధి బిల్లులు చెల్లించకపోవడం వల్ల కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు రోజుకూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాలోతు రావూజ, తేజవత్ జగ్గు, పోడియం వెంకటేశ్వర్లు, కీసరి నాగరాజు, లక్ష్మి, పులి వెంకటేశ్వర్లు, సీతారాములు, మధు, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తుపాకుల, బట్టుల ఎన్నిక.




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – అఖిల భారత రైతు–కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా తుపాకుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బట్టు ప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఇల్లందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా పాలకులు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సరిపడా విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు సబ్సిడీపై సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతంగానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఒకేసారి చేయాలని,కొత్త రుణాలు ఇవ్వాలని, బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు పనులను చేపట్టి ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బట్టు ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్కె.ఉమర్, సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ, కోశాధికారి జక్కుల రాంబాబు, నాయకులు గూగులోత్ రామచందర్, పూణెం రంగయ్య, ఎట్టి నరసింహారావు, సూర్ణపాక నాగేశ్వరరావు, వల్లోజు రమేష్, కల్తి సీతారాములు, గొగ్గల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం.....



ఖమ్మం, జూన్ 18

దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం, అక్రిడిటేషన్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఫండ్, జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధన కోసం జర్నలిస్టులు మరో వీరోచిత పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఖమ్మంలోని డిపిఆర్‌సి భవనంలో ఘనంగా జరిగింది. ఉమ్మడి ఖమ్మం, భద్రాది జిల్లాల నుండి వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టుల సమావేశానికి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారి, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర కోశాధికారి యోగానంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల కళ్యాణ్ చక్రవర్తి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అల్లం నారాయణ మాట్లాడుతూ... టీజేఎఫ్ ఒక చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. గతంలో ప్రపంచంలోనే మరే దేశంలోనూ ఇలాంటి చరిత్ర నిర్మించబడలేదని అన్నారు. ఇప్పటివరకు జర్నలిస్టుల స్వేచ్ఛ అణచివేత నిర్బంధం హక్కుల సాధన కోసం జరిగిన జర్నలిస్టు ఉద్యమాల్ని చూశామనీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచంలోనే మరెక్కడ లేని విధంగా ఒక రాష్ట్ర ప్రజల అస్తిత్వం కోసం పోరు సలిపిన ఘనమైన చరిత్ర టీజేఎఫ్ జర్నలిస్టుల దేనని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహోన్నతంగా సాగించిన ఉద్యమం టీజేఎఫ్ జర్నలిస్టులకే దక్కుతుందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో చలన శీలంగా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకుల మధ్య నిర్మించిన ఒక వీరోచిత పోరాట చరిత్ర టీజేఎఫ్ దేనని అన్నారు. మన జర్నలిస్టులు ఒక చరిత్ర నిర్మాతలని ఆయన అన్నారు. మన యూనియన్ వెనుక ఒక సుదీర్ఘమైన పోరాట చరిత్ర ఉందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టుల ఉద్యమాల చరిత్రలో పదివేల మందితో ఒక మహాసభ నిర్వహించిన ఘనమైన చరిత్ర మనదేనన్నారు. సభలో పాల్గొన్న 10వేల మంది ప్రజలు కాదని కలం కార్మికులని అంతమంది జర్నలిస్టులతో పోరాడి నిర్మించిన యూనియన్ మనదేనన్నారు. ఢిల్లీలో 2వేల మందితో ధర్నా నిర్వహించి సరికొత్త జర్నలిస్టు ఉద్యమాలకు ఊపిరి ఊదామని అల్లం నారాయణ స్పష్టం చేశారు. ఇంత పెద్ద విజయం సాధించిన యూనియన్ చరిత్ర వెనుక గ్రామీణ ప్రాంత విలేకరులదే ప్రధాన పాత్రని అన్నారు. ఒక వైపు తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడుతూనే మరోవైపు ప్రతిపక్ష పాత్ర పోషించామన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం రాష్ట్ర సాధనలో తమ పదవులకు రాజీనామా చేయని నాయకుల ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహించి వారిని పదవులకు రాజీనామా చేయించిన చరిత్ర కూడా మనదేనన్నారు. కడుపు కొట్టుకొని మన సమస్యలను వదిలి రాష్ట్ర సమస్యలపై పోరాడిన చరిత్ర ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, జర్నలిస్ట్ సంక్షేమ నిధి, అక్రిడిటేషన్లు ఈ నాలుగు అంశాలపై మరో చరిత్రకు, మరో పోరాటానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాను మీడియా అకాడమీ చైర్మన్‌గా ఉన్న సమయంలో 100 కోట్లతో జర్నలిస్ట్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకున్నామని రూ.15 కోట్లతో మీడియా అకాడమీ భవనం నిర్మించామని అన్నారు.

### ఖమ్మం జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యపై మరో ఉద్యమం

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా జీవో జారీ చేసి కేటాయించిన 26 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టులకు పంచేంతవరకు ఉద్యమించాల్సిందనని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. రెండు రోజుల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసి వినతి పత్రం ఇచ్చి జర్నలిస్టుల పక్షాన కృషిచేసిన ఖమ్మం జిల్లా టీఏడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రత్యేక చొరవను ఈ సందర్భంగా అల్లం నారాయణ కొనియాడారు.

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు మాట్లాడుతూ... కేవలం సమావేశం ఉందని పిలుపునిచ్చిన 24 గంటల వ్యవధిలో ఇంతమంది జర్నలిస్టులను సమావేశపరిచిన ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులను కొనియాడారు. జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మారుతి సాగర్ రావు అన్నారు. ఇండ్ల స్థలాల సాధనకు రాష్ట్ర కమిటీ నుండి వచ్చి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఉద్యమంలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ అర్బన్ ఈ మూడు ప్రాంతాలలో ఇండ్ల స్థలాల పంపిణీలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. జీవోలు ఇచ్చి స్థలాలు కేటాయించినా పంపిణీలో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 16 వేల అక్రిడేషన్లు మాత్రమే ఉంటే తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ఏకంగా 23 వేల అక్రిడేషన్ కార్డులు సాధించుకున్నామని మారుతి సాగర్ రావు గుర్తు చేశారు. డెస్క్ జర్నలిస్టులకు తప్పకుండా అక్రిడిటేషన్‌లు ఉండాల్సిందేనన్నారు.

రాష్ట్ర నాయకులు రమణకుమార్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా అల్లం నారాయణ జర్నలిస్టు సంక్షేమం కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. ప్రభుత్వాలు ఏమైనా మీడియా అకాడమీ మాత్రం స్వతంత్ర వ్యవస్థగా పనిచేయాలని రమణ కుమార్ సూచించారు.

యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమంలో అల్లం నారాయణ సారథ్యంలో సాధించిన విజయాలు అనిర్వచనీయమన్నారు. కోవిడ్ కష్టకాలంలో జర్నలిస్టులను ఆదుకున్న చరిత్ర మనదేనన్నారు. ఇటీవల కాలంలో ఆరు నెలల వ్యవధిలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అందాల్సిన లక్ష రూపాయల సహాయం, కుటుంబ సభ్యులకి అందాల్సిన పింఛన్ గురించి ఖమ్మంలో జరపనున్న మహాసభల సందర్భంగా ఆ యూనియన్ నాయకులు స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉందని ఐజేయూ నాయకులను ఉద్దేశించి యోగానంద్ అన్నారు.

యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ... ఖమ్మం నా సొంత జిల్లాగా భావిస్తాను అన్నారు. కొన్ని యూనియన్ల తప్పుడు వాగ్దానాలను జర్నలిస్టు మిత్రులు నమ్మవద్దన్నారు. ఇండ్ల స్థలాలు మినహా తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 ఏళ్ల కాలంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారి సారథ్యంలో అన్ని సాధించుకున్న ఘనత మన యూనియన్ కే దక్కిందన్నారు. టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో నాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి పి గౌతమ్ నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులకు అందాల్సిన ఇంటి స్థలాలు అందకుండా పోయాయి అన్నారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు 23 ఎకరాలను, కొత్తగూడెం జిల్లాలో 17 ఎకరాలు కేటాయిస్తూ ఖమ్మం ఉమ్మడి జిల్లా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని క్యాబినెట్ ఆమోదం తెలిపినా.. జర్నలిస్టులకు అందకపోవడం శోచనీయమన్నారు. ఖమ్మం నగరంలో గత జనవరి 18న బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన హామీకి ఖమ్మం జిల్లా మంత్రి అజయ్ కుమార్, కలెక్టర్ విపి గౌతం తూట్లు పొడిచారన్నారు. యూనియన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం టియుడబ్ల్యూజేఎఫ్ ద్వారానే సాధ్యమన్నారు. జర్నలిస్టుల కష్టకాలంలో అండగా నిలిచింది టీజేఎఫ్ యూనియన్ మాత్రమే అన్నారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. అనేక ఉద్యమాల ద్వారా జర్నలిస్టుల సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో టీజేఎఫ్ యూనియన్ ద్వారానే సాధ్యమైందన్నారు. ఖమ్మం జిల్లాలో యూనియన్ బలంగా పనిచేస్తుందన్నారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మాట్లాడుతూ.. కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.

### రామోజీరావు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లకు నివాళులు

ఖమ్మం డిపిఆర్‌సి భవనంలో మంగళవారం జరిగిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం భద్రాద్రి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో తొలిత ఇటీవల చనిపోయిన ఈనాడు సంస్థల అధినేత జర్నలిస్ట్ రామోజీరావు, భద్రాద్రి జిల్లా ఇల్లందుకు చెందిన జర్నలిస్ట్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మృతికి సమావేశం ఘనంగా నివాళు లర్పించింది. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర బాధ్యులను ఖమ్మం భద్రాది జిల్లాల జర్నలిస్టు యూనియన్లు శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, లింగయ్య, శెట్టి రజనీకాంత్, ఖమ్మం జిల్లా ఖమ్మం జిల్లా యూనియన్ నాయకులు వనం నాగయ్య, అమ్మా న్యూస్ బ్యూరో మందుల ఉపేందర్, మహిళా జర్నలిస్టు భారతి, పిన్ని సత్యనారాయణ, ఆర్‌టివి ఉదయ్, బీఆర్కే న్యూస్ శ్రీధర్ శర్మ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, అశోక్, కెరటం న్యూస్ శ్యామ్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, వివిధ పత్రికల జిల్లా బ్యూరోలు, స్టాఫర్లు, మండల, నియోజకవర్గ స్థాయి విలేకరులు పాల్గొన్నారు.

## సీఎం సార్ మాకు సకాలంలో జీతాలు చెల్లించండి

- అంగన్వాడి టీచర్ల ఆవేదన
- సిడిపిఓ కార్యాలయంలో వినతిపత్రం



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు, సకాలంలో జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంగన్వాడి టీచర్లు వేడుకుంటున్నారు. మంగళవారం చంద్రుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తమకు జీతాలు సకాలంలో ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతినెల 14వ తేదీన తమ వేతనాలు ఇచ్చే వారని. కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం రెండు నెలలుగా కావస్తున్నా నేటికీ వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో ఇల్లు గడవడం కష్టంగా మారిందని ఇప్పుడు జీతాలు సకాలంలో రాకపోవడంతో ఇల్లు గడవడం కూడా కష్టంగా మారిందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య లలిత మాట్లాడుతూ.. ఐసిడిఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు, సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల రూపాయలు, హెల్పర్లకు లక్ష రూపాయలు, ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, ఆరోగ్య లక్ష్మి బిల్స్, టిఏ, డిఏలు హెల్త్ ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు, అందరికీ హెల్త్ కార్డులు, పాడైపోయిన సెల్ ఫోన్ స్థానంలో నూతన ట్యాబుల్, ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాల్లో త్రాగు నీరు, కరెంట్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భుక్య హారతి, ఏనపనూరు రమాదేవి, జయ, సుభాషిణి, గోపమ్మ, శోభారాణి, అనిత, ఈసం రమాదేవి, వరలక్ష్మి, జానకి, వాని, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టండి

- దశలవారి ఉద్యమాలకు త్వరలో శ్రీకారం
- టీఎస్ టిడబ్ల్యూటియు జిల్లా కార్యదర్శి నునావత్ శంకర్

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, మార్గదర్శకాలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్ టీ డబ్ల్యూ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నునావత్ శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం వారు ఇరువురు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మాదిరిగానే ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాల్సి ఉంది. కానీ ఎన్నో ఏళ్లుగా గిరిజన సంక్షేమ అధికారులు కుంటి షాకులు చెబుతూ తమ సహనాన్ని పరీక్షిస్తున్నారని మండిపడ్డారు. స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలోని పంచాయతీరాజ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీల ప్రక్రియ పూర్తయ్యే దశకు వచ్చినప్పటికీ. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీలు పదోన్నతులు మార్గదర్శకాలు జారీ కాకపోవడం పట్ల గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. జోనల్ వ్యవస్థ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రధానోపాధ్యాయుల అపార్ట్మెంట్ అథారిటీ పూర్తి చేయకపోవడం ఆ శాఖ అధికారుల తప్పిదం అని మండిపడ్డారు. సుమారు 5000 మంది పైగా ఉన్న ఉపాధ్యాయుల జోనల్ వ్యవస్థ సంబంధించిన ప్రక్రియను పట్టించుకోకపోవడం ఉపాధ్యాయులపై ఉన్న వివక్షతకు అర్థం పడుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బదిలీలు పదోన్నతులు కార్యక్రమం చేపట్టాలన్నారు. లేని పక్షంలో దశల వారిగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.



# అక్రమంగా మట్టి రవాణా.. లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మండల పరిధిలో చెరువుల మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతోంది. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఖమ్మం జిల్లా మధిర మండలం మడుపల్లి చెరువు నుండి అనుమతి లేకుండా తోలుతున్న మట్టి లారీలను గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. ఏ అనుమతితో మట్టి రవాణా చేస్తున్నారని లారీ డ్రైవర్లతో వాగ్వాదానికి దిగారు. వివరాల్లోకెళ్తే మడుపల్లి పాత చెరువు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న లారీలను మడుపల్లి గ్రామస్తులు ,రైతులు అడ్డుకొని నిరసన తెలియజేస్తు దీనిపై తక్షణమే ఐబి డీఈ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రైతుల పేరుతో ఇరిగేషన్ వారి పర్మిషన్ ను







తీసుకుంటూ కొందరు పర్మిషన్ ఒక దగ్గర తీసుకొని వేరే ఒక చోటుకి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని ఆరోపించారు.మడుపల్లి గ్రామంలో ఎస్సి స్మశాన వాటికను సైతం వదలకుండా తవ్వకాలు చేపడు తున్నారని స్థానికులు వాపోయారు. ఒక రైతుకు పొలానికి తోలుకోవడానికి సంబంధిత అధికారులు పర్మిషన్ను 2.5 అడుగులు తవ్వకాలు జరపాలి.కానీ 6 నుండి 7అడుగులు తవ్వకాలు జరుపుతు అక్రమంగా మట్టి వ్యాపారం చేస్తున్నారాన్నారు. చెరువు నుండి గ్రావెల్ ను ట్రాక్టర్లు,టిప్పర్ల ద్వారా ఓవర్ స్పీడ్ తో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను ఆపాలని మడుపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ స్థలం లీజ్ వేలం రూ.46,116 కైవసం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని ఆర్టీసీ( ప్రస్తుతం పంక్షన్ హాలు) ఉన్న స్థలం ను అధికారులు మంగళవారం వేలం టెండర్ ను నిర్వహించారు. టెండర్ లో మొత్తం 10 మంది పోటీ పడ్డారు.వీరిలో గుండా బ్రహ్మం అనే రియల్టర్ అత్యధికంగా రూ.46,116 లను టెండర్ వేయటంతో ఆర్టీసీ అధికారులు ఆయన స్థలం ను అప్పగించారు. ఐదేళ్ల పాటు ఆర్టీసీ స్థలం లీజ్ లో ఉంటుంది.బస్టాండ్ స్థలం ను ప్రయాణికుల సౌకర్యార్థం ఉంచాలని ప్రజా సంఘాలు,సామాజిక కార్యకర్తలు ఆందోళన చేసినప్పటికీ ఆర్టీసీ అధికారులు లీజ్ వేలం పాట నిర్వహించారు.కాగా టెండర్ ద్వారా ఆర్టీసీ కి భారీ గా ఆదాయం పెరిగింది.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పోటీదారులు టెండర్ లో పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటమే కాంగ్రెస్ పార్టీ మొట్ట మొదటి కర్తవ్యం

**-సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్**




**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 18 :**
మండల పరిధి పేరువంచ గ్రామానికీ చెందిన కీసర కృష్ణారెడ్డి , తన సతీమణి సులోచన రెడ్డి కుతూరు నమృత రెడ్డి లబ్ది దారులకు రూ,1,00,116 /- రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మీ చెక్కులను సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ లు అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సర్కారు పార్టీలకు అతీతంగా, ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచడమే కాంగ్రెస్ పార్టీ మొట్ట మొదటి కర్తవ్యం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు కీసర మోహన్ రెడ్డి,కీసర మధుసూదన్ రెడ్డి,పరిమి భరత్ ,జోనబోయిన గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి ఆడబిడ్డలకు ఆసరా

**- ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి**

**- 96 మంది లబ్దీదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ**







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
కళ్యాణలక్ష్మి పథకం పెళ్ళైన ఆడపిల్లలకు,వారి కుటుంబాలకు ఆసరాలాంటిదని శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. స్థానిక ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో మండల పరిదిలోని సుమారు 96 మంది కళ్యాణలక్ష్మి లబ్దీదారులకు మంజూరైన రూ.96,11,136 చెక్కులను ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం శరవేగంగా అభివృద్ధి పథంలోకి దూసుకెళ్తుందని,బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి,నాగలక్ష్మి,పద్మజ్యోతి, సలీమాఖాతూన్,నాగుల్ మీరా, జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు,దొడ్డా శ్రీను,గాదే చెన్నారావు,నరుకుళ్ళ అప్పారావు,వెచ్చా రాంప్రసాద్,కమల్ పాషా,మదు,పింగళి సామ్యేల్, షరీఫ్, రామకృష్ణ,మట్టా చెన్నారావు, ఆనంద్, కుమారి,కల్లూరు ఆర్.డి.ఓ,ఆర్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రూపాదేవి



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
గిరిజన అభివృద్ధి శాఖ ఖమ్మం డివిజన్ ఏటిడిఓ గా రూపాదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్చార్జి ఏటీడీవో గా ఉన్న జహీరుద్దీన్ స్థానంలో రూపాదేవి బాధ్యతలు తీసుకున్నారు. రూపాదేవికి గతంలో ఖమ్మంలో హెచ్ డబ్ల్యు ఓ గా పనిచేసిన అనుభవం ఉంది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏటీడీవో రూపా దేవిని వసతి గృహ సంక్షేమ అధికారులు నర్సింగ్ తిరుమలరావు, కంభం తిరుపతిరావు, హనుమంతరావు, రమా కుమారి, నాగమణి, జూనియర్ అసిస్టెంట్ సౌజన్య తదితరులు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

# నేషనల్ డి వార్మింగ్ డే పై సమావేశం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



రేపు నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వ సందర్భంగా చేపట్టాల్సిన ప్రణాళికలపై మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల టాస్క్ ఫోర్స్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వి.స్రవంతి మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలకు నులిపురుగుల నివారణలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు విద్యార్థులు, చిన్నారులు పూర్తిస్థాయి లో హాజరయ్యేలా ముందస్తు సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తమ భాధ్యతగా విద్యార్థులకు చిన్నారులకు మాత్రలు ఇప్పించాలని కోరారు. ఏ ఇతర కారణాల చేత అయిన గాని 20వ తేదీన అల్బెండజోల్ మాత్ర తీసుకోని వారు 27వ తేదీన విధిగా తీసుకోవాలన్నారు. రేపు నిర్వహించాల్సిన నులిపురుగుల నివారణ కార్యక్రమం పై ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో సి హెచ్ ఓ శ్రీనివాసరావు, డాక్టర్ కావ్య, గిర్దావర్ లక్ష్మణ్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సుజాత, సింధు, ప్రియాంక పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డికి ఘన స్వాగతం పలికిన జర్నలిస్టులు...

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





టి.యు.డబ్ల్యుజె రాష్ట్ర మూడో మహాసభలు ఖమ్మం లో జరుగుతున్న సందర్భంగా మహాసభల్లో పాల్గొనేం దుకు మంగళవారం ఖమ్మం వచ్చిన ఐజెయు జాతీయ అధ్యక్షులు మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి కి ఆయనతో పాటు వచ్చిన అతిథులకు టి యు డబ్ల్యుజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు.ఖమ్మంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్లో ఈనెల 19 20 రెండు రోజులపాటు రాష్ట్ర మూడో మహాసభలు జరగనున్నాయి. శ్రీనివాసరెడ్డి తో పాటుగా టి యుడబ్ల్యుజె ఐజేయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్ విరహత్ ఆలి తోపాటుగా పలువురు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. టి యు డబ్ల్యు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాంనారాయణ నేతృత్వంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి తో పాటుగా అతిథులకు ఘనంగా సత్కరించారు.

## ఆంజనేయస్వామి దేవాలయవార్షికోత్సవంకు హజరై అన్నదాన కార్యక్రమాన్ని

### -ప్రారంభించిన పువ్వాళ్ళదుర్గాప్రసాద్



**వైరా.సూర్యమేజర్ న్యూస్ః-** వైరా మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులో ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవానికి లిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని ఆలయ కమిటీ ఆహ్వానించినది వారి ఆహ్వానాన్ని మన్నించి అక్కడికి చేసుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, స్థానిక కౌన్సిలర్ గుగులోత్ లక్ష్మీబాయి, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పొదిల హరినాథ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, పణీతి శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పువ్వాళ్ళ రాము, మాడపాటి కిషోర్, వాంకుడోతు బీక్యా, గుగులోతూ ఉపేందర్, ధరవత శంకర్ నాయక్, గూగులోత్ దుర్గ, గుగులోత్ సుతారి రాము, తేజావత్ రాము, తదితరుల పాల్గొన్నారు,

## 2025 నాటికి గ్రామా పంచాయతీలను టిబి రహిత గ్రామా పంచాయతీలుగా మార్చుదాం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 18 :**
గ్రామ పంచాయతీలో మంగళవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి వైద్యులు సుబ్బారావు ఆదేశాల మేరకు, కల్లూరు పీ హెచ్ సీ వైద్యాధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో శాంతినగర్ లో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమానికి వృద్ధులు,డయాబెటిక్, బిపి , మొదలగు వారి నుండి కళ్లె నమూనాలను సేకరించడం జరిగిందని,శాంతినగర్ గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ జి రామారావు, టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని, తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి గ్రామ పంచాయతీని టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని, ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, స్వచ్ఛందంగా ముందుకొచ్చి, టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కల్లెపరీక్షలు చేయించుకోవాలని వారు తెలియజేశారు.

**టిబి వ్యాధి లక్షణాలు**

1) రెండు వారాలపై బడి దగ్గు, జ్వరం రావడం., 2) రాత్రి సమయంలో చెమటలు పట్టడం, 3) ఆకలి లేకపోవడం, 4) బరువు తగ్గడం. ఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు , తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి తెలియజేశారు. ఈ టీబీ వ్యాధికి సంబంధించిన మందులు, పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే అందజేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్ , ఏఎన్ఎం రజినీ , సమాధానం,ఆశా కార్యకర్త జమలమ్మ, మైసమ్మ, వసంత గ్రామస్తులుపాల్గొన్నారు.

# నేటి నుండి టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభలు

### -ప్రారంభించనున్న సమాచార శాఖా మంత్రి పొంగులేటి
### -ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,
### - అతిథిగా మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి
### -హాజరు కానున్న 300 మంది ప్రతినిధులు










**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర తృతీయ మహాసభలు ఖమ్మం నగరంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమరజీవి అమర్‌నాధ్ ప్రాంగణ ంలో నేటి నుండి రెండు రోజుల పాటు అట్టాహాసంగా జరుగన ున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండే గాక దేశంలోని పలు రాష్ట్రాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరు కానున్నారు. మంగళవారం నాటికే తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, పూర్వ అధ్యక్షులు దేవులపల్లి అమర్, జాతీయ అధ్యక్షులు బల్విందర్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శులు వై.నరేంద్రారెడ్డి, సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ ఖమ్మం చేరుకున్నారు.రాష్ట్ర మహాసభలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఉదయం పది గంటలకు ప్రారంభించ నున్నారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరుకానున్నారు. ఈ సభలో మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, టియూడబ్ల్యూజె మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ ప్రసంగించనున్నారు. గురువారం జరిగే ముగింపు సభకు రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఆ సభలో జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొంది ంచనున్నారు. ఈ సభలో 12 తీర్మానాలను ఆమోదించనున్నారు.

**- ఘనంగా ఏర్పాట్లు**

రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన సంఘం ఘనంగా ఏర్పాట్లు చేసింది. టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ఆధ్వర్యంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి ఏనుగు వెంకటేశ్వరరావు నేతృత్వంలోని కమిటీ ఘనంగా ఏర్పాట్లను పూర్తి చేసింది. వచ్చిన అతిథులకు సౌకర్యాలతో పాటు సభా నిర్వహణకు అవసరమైన సకల ఏర్పాట్లను ఆహ్వాన సంఘం పూర్తి చేసింది. మహాసభల విజయవంతానికి 8 సబ్ కమిటీలు నిమగ్నమై పని చేస్తున్నాయి.

## సింగరేణి టియుడబ్ల్యూ జే మహాసభలను జయప్రదం చేయండి..

### -మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి 18)ఖమ్మం జిల్లా కేంద్రంలో నేటి నుంచి 19,20వ తేదీలలో జరిగే టియుడబ్ల్యూ జే (ఐ జే యు) 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.కారేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆ సంఘం సభ్యులు,ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం బైపాస్ రోడ్డు సమీపంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్ లో జరిగే ఈ మహాసభలకు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ మహాసభల్లో జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై తీర్మానాలు చేస్తారన్నారు. ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు,ఉద్యోగ భద్రత తదితర అంశాలపై తీర్మానాలు చేస్తారని తెలిపారు. ఈ మహాసభలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు,ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్,ముక్కా వెంకటేశ్వర్లు, గుడెల్లి శ్రీనివాస్,చిన్ని ప్రవీణ్ కుమార్, కేతిమాల సురేష్, బాణోత్ బాలు నాయక్, భయ్యా నాగేశ్వరరావు,బోడ అశోక్, ఆదెర్ల నాగరాజు, తోకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ విద్యా విధానం..

### -నేటి నుంచి అంగన్వాడీ టీచర్లకు ఐదు రోజుల శిక్షణ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూన్ 18)2024,2025 సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా సవరించిన ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధనపై జిల్లా స్థాయి నుండి పదిమంది సూపర్వైజర్లకి ఐదు రోజులపాటు శిక్షణ ఇచ్చి ఉన్నారు.ఆ శిక్షణా కార్యక్రమాల అనంతరం ప్రతి ప్రాజెక్టు స్థాయి నందు అంగన్వాడీ టీచర్స్ కి మూడు రోజులపాటు బ్యాచ్ కి 35 మంది చొప్పున శిక్షణ ఇవ్వవలసిందిగా గౌరవ సెక్రెటరీ,డైరెక్టర్ ఆదేశించి ఉన్నారు.వారి ఆదేశాల మేరకు నేటి నుంచి శిక్షణా కార్యక్రమాలు.. నిర్వహించబడును. కామేపల్లి రెండు బ్యాచ్ లు,సింగరేణి నాలుగు బ్యాచ్ లు, ఏన్కూరు రెండు బ్యాచ్ లు చేసి శిక్షణ ఇవ్వబడుతుంది.ఈ శిక్షణ కార్యక్రమంలో క్రింది అంశాలపై అంగన్వాడీ టీచర్లకి అవగాహన కలిగించబడుతుంది.పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన సదస్సు,పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత,పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత, తరగతి గది నిర్వహణ,అభ్యసన మూలల,పిల్లల అభివృద్ధి పరిశీలన ( అసెస్మెంట్)జూన్ జూలై నెలలకు సంబంధించిన సిలబస్, ప్రకృతి సందర్శన ప్రాముఖ్యత,అంగన్వాడీ టీచర్స్ కి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిడిపిఓ తెలియజేశారు.

సూర్య
www.suryaa.com

బుధవారం 19 జూన్ 2024

# అంగన్వాడీ కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల ఇవ్వాలి

## -ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అంగనవాడి కార్యకర్తలు అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిడిపిఓ కార్యాలయాల వద్ద జరిగిన ధర్నాలో కామేపల్లిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో అంగనవాడీలు రిటైర్మెంట్ బెనిఫిట్ కొరకు పోరాటం చేస్తే కేవలం టీచర్ కు లక్ష రూపాయలు ఆయాకు 50 వేల రూపాయలు ఇస్తామని గత ప్రభుత్వం చెప్పిందన్నారు. దాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 19వ తేదీ నుండి అక్టోబర్ 14వ తేదీ వరకు 24 రోజులు పాటు సమ్మె చేసిన ప్రభుత్వం దిగి రాలేదన్నారు. సమస్యల పరిష్కారం కై సమ్మె చేసిన ప్రభుత్వం దిగి రాకపోవడంతో అంగనవాడి కార్యకర్తలు అంద రూ కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపారని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన



హామీల ప్రకారం అంగనవాడి కార్యకర్తలకు 18 వేల రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న టిఏ డిఏ లను కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులను కోరారు. వీరికి జీతం తక్కువ వస్తున్నప్పటికిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం వెబ్సైట్లో చూపించడం కారణంగా ఏ రకమైన సంక్షేమ పథకానికి అర్హత పొందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కామేపల్లి సిడిపిఓ దయామనికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి). మేరీ, ఆదిలక్ష్మి , లక్ష్మీమని ,ఝాన్సీ, అనసూర్య , లక్ష్మి ,మరియమ్మ, లక్ష్మి , బసవమ్మ అమృత , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యంపిడిఓకి వేతనాలు త్వరగా ఇప్పించాలని మేట్స్ వినతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 18)మేట్సు తమకు వేతనాలు త్వరగా ఇప్పించాలని కోరుతూ సింగరేణి మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మేట్స్ మంగళవారం ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేట్స్ భూక్యా లక్ష్మణ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలో మొత్తం 70 మంది మేట్స్ ఉన్నామని,తాము మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని, అయితే తమకు రెండు సంవత్సరాలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. పని ప్రదేశాలు దూరంగా ఉన్నా, కొండలు, గుట్టలు ఉన్నా ఉపాధి కూలీల హాజరు దృష్టిలో ఉంచుకొని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాము విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా జీతాలు లేకపోవడంతో తాము, తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. అందుకే తమకు త్వరగా వేతనాలు ఇప్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మేట్స్ గుగులోత్ దేవేందర్,తేజావత్ సురేష్, గుగులోత్ రాందాస్,ప్రసాద్, బాణోత్ నాగేశ్వరరావు,రాందాస్,కురసం చైతన్య ,బొర్రా రవి పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం, వైరాలో పీఎం కిసాన్ 17వ విడత లైవ్ టెలికాస్ట్ కార్యక్రమం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃు**

కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు మంగళవారము ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిఎం కిసాన్ సమ్మన్ యోజన ద్వారా 17వ విడత రైతులకు అందించే పెట్టుబడి సాయం అర్హులైన ఒక్కో రైతు ఖాతాలోకి 2000 రూపాయలు జమ చేసే కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో తొమ్మిది కోట్ల 26 లక్షల మంది లబ్ధిదారులకు 20 వేల కోట్లు రూపాయలు బదిలీ అవుతున్నవి. ఖమ్మం జిల్లాలో 1.70 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా వీరికి ఇప్పుడు రూపాయలు రెండువేల చూపున 34 కోట్లు జమ అవుతున్నాయి. ఈ కార్యక్రమంను సాయంత్రం 5 గంటలకు ప్రత్యక్షంగా ఖమ్మం జిల్లా రైతులు కృషి విజ్ఞాన కేంద్రం, వైరా నందు వీక్షించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి ఎం. విజయనిర్మల. పాల్గొని రైతులు పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొంది వ్యవసాయంలో మంచి దిగుబడులు



సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీ బీవీ రమణ. పాల్గొని రైతులు ఆహార ధాన్యాలతో పాటు కూరగాయల సాగు మరియు ఇతర ఉద్యాన పంటలో వేసుకొని వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కార్యక్రమంలో వైరా వెటర్నరీ డాక్టర్ శ్రీ రాకేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు గొర్రెల పెంపకం డైరీ కోళ్ల పెంపకం సమగ్రంగా సమీకృత వ్యవసాయం చేయాలని రైతులకు కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన మరియు విస్తరణ సలహా నెంబర్ శ్రీ రామ ప్రతాప్ మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో కృషిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం, వైరా కోఆర్డినేటర్ డాక్టర్. కె.రవి కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్. జెస్సీ సునీత. డబ్లు, శ్రీమతి.ఫనీశ్రీ మరియు కె.వి.కె సిబ్బంధి పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని లైవ్ టెలికాస్ట్ ని వీక్షించారు.

# ప్రగతి నివేదికల వివరాలు ఎక్కడ...గోసు.మధు.




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

గత మూడునెలలుగా చేసిన అభివృద్ధి పనులు, పురోగతి సాధించిన దానికి సంబంధించిన వివరాలతో కూడిన ప్రగతి నివేదికలు ప్రజాప్రతినిధులకు ఎందుకు ఇవ్వలేదని ఎన్ ఎస్ పి అధికారులను ఎంపిపి గోసు.మధు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సాదారణ సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. ఆయా శాఖలకు సంబంధించిన మూడునెలల పురోగతిని నివేదికల ద్వారా అధికారులు చదివి వినిపించారు. పెద్దగోపతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ గా వచ్చువ్యాదుపట్ల అప్రమత్తంగా ఉండాలని ,ఈ నెల 20న జాతీయ నులుపురుగులదినోత్సవ కార్యక్రమానికి హాజరై ఆల్బండ్జజామ్ మాత్రలు వెపించాలని తెలిపారు. అరుణోదయ పత్తిగింజలను ఎవ్వరు వాడొద్దని వాటికి అనుమతి లేదని వ్యవసాయ అధికారి బాలాజీ తెలిపారు. ఏ అధికారైన శాఖలకు సంబంధించిన నివేదికలను సమావేశానికి ముందుగానే మూడునెలలుగా చేసిన పని వివరాలను సభ వేదికపై మరియు సర్వసభ్యసమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులకు నివేదికలను అందించాల్సి అవసరం ఆనవాయితీగా ఉండగా ఎన్ ఎస్ పి అధికారులు మాత్రం సభాధ్యక్షులు ఎంపిపి గోసు.మధుకి,ఎ ఒక్క ప్రజాప్రతినిధులకు నివేదికలను ఇవ్వకుండానే చదివి వినిపిస్తున్న క్రమ%శీ%లో వారిపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిటిసి సభ్యులు గెలిసి 5 స%శీ%త్సరాలు పూర్తి కాబోతున్న సమయంలో చివరి సమావేశం కావడంతో సాదా సీదగా నడిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారాణి,తహశీల్దార్ తఫజల్ హుస్సేన్,ఎ%శీ% పి ఓ ప్రభాకర్ రెడ్డి,పి ఆర్ ఏఈ రమేష్,విద్యుత్ శాఖ ఏ ఈ సురేష్,శ్రీకాంత్,రాజన్,ఐసిడిఎస్ సూపర్వేజర్ అరుణ,ఏ పి ఎం అమ్మజాను ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మళ్లీ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమ లులో భాగంగా ప్రజాపాలన కేంద్రాల ఏర్పాటు కు మంగళవారం శ్రీకారం చుట్టింది. లోక్సభ పట్టభద్రుల,ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ ముగియటంతో తాజాగా ప్రజాపాలన కేంద్రాలను అధికారులు పున ప్రారంభించారు. వీటిలో ప్రధానంగా గృహాజ్యోతి, (జీరో విద్యుత్ బిల్లు), రూ.500 లకే వంట గ్యాస్ పథకాలకు దరఖాస్తులకు స్వీకరిస్తున్నారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు అందించగా.. లబ్దిదారుల పొరపాట్లతో పాటు ఆన్లైన్ చేసే సమయంలో రేషన్ కార్డులు, గ్యాస్ నెంబర్లు తప్పుగా నమోదు కావటం తదితర సాంకేతిక కారణాల వలన పథకాలులు వర్తించక లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారు. వీటిని పునపరిశీలి ంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంది. మండల కేంద్రంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వీరి కోసంనేలకొండపల్లి ఎంపీడీవో యర్రయ్య ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసి వారికి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. కాగా రోజుకు 60 మంది మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

# తహాశీల్దార్ బదిలీ..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

తహాశీల్దార్ తఫజల్ హుస్సేన్ మంగళవారం బదిలిఅయ్యారు. వరంగల్ జిల్లా నుండి వచ్చిన తను ప్రస్తుతం జిల్లాకలెక్టర్ కార్యాలయంలోని సూపరడెంట్ నియమించారు. కలెక్టర్ కార్యాలయంలో సూపరడెంట్ గా ప్రస్తుతం పనిచేస్తున్న రాంబాబును కొణిజర్ల తహాశీల్దార్ గా నియమించిన్నారు.

# ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా పోటీకి నామినేషన్ దాఖలు చేసిన గుమ్మడివెల్లి శ్రీనివాస్







**సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం నగరంలో మంగళవారం స్థానిక గుట్టల బజార్ కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగ ణంలో ఉన్న జిల్లా ఆర్యవైశ్య కార్యాలయంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ 2024-26 నూతన అధ్యక్షుని పోటీకి గుమ్మడివెల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్య మిత్రులతో కలిసి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు గెల్లా జగన్మోహన్రావు , వనమా విశ్వేశ్వరరావు లకు మరియు ఎన్నికల పర్యవేక్షకులు నూకల శ్రీనివాసరావు , చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు లకు అందజేశారు .

తను గతంలో 2022 2024 ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి వారి పాలకవర్గం మరియు కార్యవర్గం సాయ సాకారాలతో , దాతల సహాయ సహకా రాలతో ప్రధాన కార్యదర్శిగా ఉంటూ పేద నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా ఉండి ఆర్థిక సహాయం మరియు పలు సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు . ఈసారి అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరిస్తే మరింతగా అభివృద్ధి చేస్తూ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని , ఎల్లవేళల్లో ఆర్యవైశ్యులకు వెన్నంటుగా ఉండి ఆర్యవైశ్యుల సంక్షేమ కోసమే శక్తివంచన లేకుండా కృషి చేశారని అన్నారు .

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల







సూర్య ప్రతినిధి ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో రాజకీయాలు మాట్లాడటం మంచిది కాదుఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాలి. తెలుగుజాతి ఔన్నత్యాన్ని, కీర్తిని కాపాడుకోవాలి. తెలుగు ప్రజల కష్టాలు తీర్చే శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థించా.

## మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువకు ప్రతిపాదన

### – పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ అధికారుల ప్రస్తావన





**సూర్య బ్యూరో/కూసుమంచి మేజర్ న్యూస్ :**
మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువను నిర్మించడం ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు ప్రస్తావించారు. దీనికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసి ఈ విషయాన్ని తన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో చర్చించి అమలు చేద్దామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారని ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాలేరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అయిన సందర్భంగా పై విషయం చర్చకు వచ్చింది.

## నేడు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం సూర్య బ్యూరో:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లోని ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మూడవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పర్యటనలో భాగంగా జీళ్ళచెర్వు, కేశవాపురం, ధర్మ తండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్య తండా, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి, చౌటపల్లి, బోడియా తండా గ్రామలను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.



## వర్షం కోసం గ్రామాల్లో పూజలు

### – ముఖం చాటేసిన వరుణుడి కోసం ఎదురుచూపులు
### – ఎర్రగడ్డ గ్రామంలోని బొడ్రాయికి జలాభిషేకం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో తొలకరి వర్షాలు కురుస్తున్నాయి. రైతులంతా వ్యవసాయ పనుల్లో బీజీ అయిపోయారు.కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం వరుణ దేవుడి కటాక్షం కోసం జనం పూజలు చేస్తున్నారు.ముఖం చాటేసిన వరుణుడి కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.వర్షాలు కురవాలని గ్రామాల్లో పూజలు చేస్తున్నారు. పొలాలను దున్ని విత్తనాలు నాటి తొలకరి వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు వాన దేవుడు కరుణించడం లేదు జూన్ నెలంతా గడిచిపోతుది . అనుకున్న స్థాయిలో వర్షాలు పడదం లేదు.దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.వరుణ దేవుడి రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తు కలత చెందుతున్నారు.నెల రోజులుగా ఆశించిన వర్షాలు లేకపోవటంతో ఖమ్మం జిల్లా లో ని తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎర్రగడ్డ గ్రామంలో వరుణ దేవుడికి పూజలు చేస్తున్నారువర్షంమీదేఆ ధారపడివిత్తనాలునాటిఎదురుచూస్తున్న రైతులు.సీజన్ దాటిపోతుండడంతో వర్షాభావ పరిస్థితులు తీవ్ర నిరాశ మిగిలుస్తున్నాయి.దీంతో వర్షం కోసం జనం పూజలు చేస్తున్నారు ఎర్రగడ్డ గ్రామంలో వర్షాలు కురవాలని తీరు తీరుగా పూజలు చేస్తున్నారు.మొదట గ్రామంలో పిల్లలు, పెద్దలు అంతా కలిసి గ్రామ నడిబొడ్డున ఉన్నటువంటి బొడ్రాయికి జలాభిషేకాలు చేశారు. ఇలా పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయన్నది స్థానికుల నమ్మకం.

## మంత్రి తుమ్మలను కలసిన గజ్వేల్ రైతులు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహి స్తున్న గజ్వేల్ నియోజక వర్గానికి చెందిన రైతులు మంగళవారం హైదరా బాదులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు ఈ సందర్భంగా రైతులు తమ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో నూతన వరవడులను మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల తో వారు మాట్లాడుతూ మా గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమరు అండగా ఉండాలని వారు తుమ్మల కోరడం జరిగింది.

## ఆర్ఆర్ఆర్‌కు మాజీ మంత్రి జానా రెడ్డి సన్మానం



**ఖమ్మం, సూర్య బ్యూరో :**
సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన రామసహాయం రఘురాం రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మంగళ వారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో మొదటి అత్యధిక మెజారిటీ తన కుమారుడు రఘువీర్ రెడ్డి కి రాగా, రెండో అత్యధిక మెజారిటీ ఆర్ఆర్ఆర్ కి రావడం గర్వించదగిన విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కుటుంబం ఆర్ఆర్ఆర్ కుటుంబం అని జానారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ , జానా రెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.